# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# సంగారెడ్డి

శుక్రవారం 1 డిసెంబర్ 2023
FRIDAY, DECEMBER 1, 2023

SANGAREDDY

పేజీలు : 8
PAGES




ఓటు హక్కు వినియోగించుకుంటున్న జహీరాబాద్ అభ్యర్థి మాణిక్‌రావు



ఓటు వేసిన పటాన్‌చెరు అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి

- పోలింగ్ కేంద్రాలకు పోటెత్తిన ఓటర్లు
- ఓటుహక్కు వినియోగించుకున్న బీఆర్ఎస్ అభ్యర్థులు
- పెద్దఎత్తున ఓట్లు వేసిన మహిళలు, వృద్ధులు
- ఉత్సాహంగా ఓటు వేసిన కొత్త ఓటర్లు
- ఇతర ప్రాంతాల నుంచి తరలివచ్చి ఓటేశారు..



సంగారెడ్డిలో ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా ఎన్నికల అధికారి శరత్, కుటుంబ సభ్యులు

## జిల్లాలో 73.83 శాతం పోలింగ్

**జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.** అభ్యర్థుల భవితవ్యం ఈవీఎం బాక్సుల్లో భద్రంగా ఉంది. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోవడానికి ఆసక్తి చూపారు. గ్రామాల్లో ఉదయం నుంచి పోలింగ్ స్టేషన్ల వద్ద ఓటర్లు బారులుతీరారు. జిల్లాలో 73.83 శాతం ఓటింగ్ నమోదైంది. అత్యధికంగా జహీరాబాద్ నియోజకవర్గంలో 79.84 శాతం, తక్కువగా పటాన్‌చెరు నియోజకవర్గంలో 69.72 శాతం పోలింగ్ నమోదైంది. ఐదు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ వైపు ఓటర్లు మొగ్గు చూపారని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. అభివృద్ధి, సంక్షేమానికి జైకొట్టిన ఓటర్లతో బీఆర్ఎస్ గెలుపు ఖాయంగా కనిపిస్తున్నది. సైలెంట్ ఓటింగ్ తమను దెబ్బ తీసిందని కాంగ్రెస్, బీజేపీ నాయకుల్లో గుబులు మొదలైంది. 3న పటాన్‌చెరులోని గీతం యూనివర్సిటీలో అన్ని సెగ్మెంట్ల ఓట్ల లెక్కింపు జరగనున్నది.

- సంగారెడ్డి(నమస్తే తెలంగాణ), నవంబర్ 30

- పలుచోట్ల మొరాయించిన ఈవీఎంలు
- అక్కడక్కడా చెదురుమదురు సంఘటనలు
- సంగారెడ్డి, పటాన్‌చెరు, అందోల్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ నేతల దౌర్జన్యం
- పటాన్‌చెరులో గుండెపోటుతో పోలింగ్ ఉద్యోగి మృతి

-లోపలి పేజీల్లో..

# పోలింగ్ ప్రశాంతం



ఓటు వేసిన సంగారెడ్డి అభ్యర్థి చింతా ప్రభాకర్

**జిల్లాలో చెదురుమదురు ఘటనలు మినహా** పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలోని సంగారెడ్డి, పటాన్‌చెరు, అందోలు, నారాయణఖేడ్, జహీరాబాద్‌లో ఉదయం 7గంటలకు మందకొడిగా ప్రారంభమైన పోలింగ్ క్రమంగా పుంజుకుంది. పలు పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు మొరాయించడం, ఓటర్లు ఆలస్యంగా ఓటింగ్‌కు రావడంతో సాయంత్రం 5గంటల తర్వాత కూడా పోలింగ్ కొనసాగింది. రాత్రి 7గంటలు దాటే వరకు కొన్ని కేంద్రాల్లో ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకున్నారు. వృద్ధులు, మహిళలు క్యూలైన్‌లో ఓపిగ్గా నిలబడి ఓట్లు వేశారు. తొలిసారి ఓటుహక్కు వచ్చిన యువత ఓటువేసేందుకు ఆసక్తి చూపారు. జిల్లాలో బీఆర్ఎస్ అభ్యర్థులతో పాటు ప్రముఖులు ఓటుహక్కు వినియోగించుకున్నారు. సంగారెడ్డి, పటాన్‌చెరు, అందోల్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ నేతలు దౌర్జన్యానికి దిగారు. పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్‌లో విధులు నిర్వహించేందుకు వచ్చిన ఉద్యోగి సుధాకర్‌కు ఛాతినొప్పి రావడంతో పటాన్‌చెరు ఏరియా దవాఖానకు తరలించారు. అప్పటికే గుండెపోటుతో మృతిచెందాడని వైద్యులు నిర్ధారించడంతో విషాదం అలుముకుంది.

- సంగారెడ్డి, నవంబర్ 30 (నమస్తే తెలంగాణ)



ఓటు వేసిన నారాయణఖేడ్ అభ్యర్థి భూపాల్‌రెడ్డి



ఓటు వేసిన అందోల్ అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్

- ఈవీఎంలలో అభ్యర్థుల భవితవ్యం
- సంగారెడ్డి నియోజకవర్గంలో 70.01 శాతం,
- అందోల్ నియోజకవర్గంలో 76.12 శాతం నమోదు
- నారాయణఖేడ్ నియోజకవర్గంలో 75.34 శాతం నమోదు
- జహీరాబాద్ నియోజకవర్గంలో 79.84 శాతం నమోదు

# ఓటెత్తారు..

- పటాన్‌చెరు నియోజకవర్గంలో 69.72 శాతం నమోదు
- జిల్లాలో మధ్యాహ్నం 3 గంటల వరకు 56శాతం పోలింగ్
- అందరి దృష్టి డిసెంబర్ 3న ఫలితాలపైనే..

-లోపలి పేజీల్లో..



ఓటు వేసేందుకు బారులు తీరిన మహిళలు

సంగారెడ్డిలో ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్‌కి తరలిస్తున్న అధికారులు